కేంద్రంలో కాంగ్రెస్ వస్తే ఉగ్రదాడులే..

- నమ్మి మళ్లీ మోసపోవద్దు
- బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ

హన్వాడలో మాట్లాడుతున్న డీకే అరుణ

నవాబ్‌పేట, ఏప్రిల్ 11 : కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఉగ్రదాడులు మొదలవుతాయని బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీ ఏమైందని ప్రశ్నించారు. మండలకేంద్రంలోని స్టార్ ఫంక్షన్‌హాల్‌లో గురువారం నిర్వహించిన బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. రేవంత్‌రెడ్డి రైతులకు ఇస్తామన్న బోనస్ ఏమైంది? రుణమాఫీ, రూ.4వేల పింఛన్, రూ.15వేల రైతుబంధు, రూ.2లక్షల రుణమాఫీ ఏమయ్యాయని నిలదీశారు. అమలు కాని హామీలు, వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక, రాహుల్‌గాంధీ ప్రధాని అయితేనే 6 గ్యారెంటీలు అమలు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెబుతున్నాడన్నారు. కాంగ్రెస్ వచ్చేది లేదు, రాహుల్ ప్రధాని అయ్యేది లేదని ఎద్దేవా చేశారు. ప్రజలు మోసపోకుండా బీజేపీ కార్యకర్తలు అప్రమత్తం చేయాలన్నారు. ప్రధాని మోదీ అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ అధ్యక్షురాలు పద్మజారెడ్డి, మండల అధ్యక్షుడు రాజు, మండల నాయకులు శ్రీ నివాసులు, బాలస్వామి, లక్ష్మీనారాయణ, యాదయ్య, ప్రాణేశ్ పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలు అమలు చేసేదెప్పుడు?

హన్వాడ, ఏప్రిల్ 11 : సాధ్యం కాని హామీలు, మాయమాటలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బీజేపీ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ ఆరోపించారు. గురువారం మండలకేంద్రంలో నిర్వహించిన మండల కార్యకర్తల సమావేశం పాల్గొని మాట్లాడారు. అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారెంటీ అమలు చేస్తామని చెప్పి ఒక్క పథకాన్ని కూడా అమలు చేయలేదన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేది లేదు.. రాహుల్‌గాంధీ ప్రధాని అయ్యేది లేదన్నారు. ప్రజలు మరోసారి బీజేపీ పార్టీనే ఆదరిస్తారని ధీమా వ్యక్తం చేశారు. రెండు రోజుల్లో గ్రామ, బూత్ కమిటీలు పూర్తి చేయాలన్నారు. కార్యకర్తలు బాధ్యతగా పనిచేసి బీజేపీ పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు వెంకటయ్య, నాయకులు పద్మజారెడ్డి, బుచ్చిరెడ్డి, అంజన్న, రాఘురాంగౌడ్, శివలింగం తదితరులు పాల్గొన్నారు.

రూ.98వేల నగదు పట్టివేత

నగదును స్వాధీనం చేసుకొని గ్రీవెన్స్ కమిటీకి అప్పజెప్పిన ఏఎస్సై సురేందర్‌బాబు

కృష్ణ, ఏప్రిల్ 11 : కృష్ణ బ్రిడ్జి వద్ద పోలీసు, కేంద్ర సాయుధ బలగాలు గురువారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కర్ణాటక రాష్ట్రం రాయిచూర్ జిల్లా సింధనూరుకు చెందిన ప్రవీణ్‌గౌడ కారులో నిజామాబాద్ వెళ్తున్నాడు. ఈక్రమంలో తనిఖీ చేయగా రూ.98వేలు గుర్తించారు. వాటికి సరైన పత్రాలు చూపకపోవడంతో నగదును స్వాధీనం చేసుకొని గ్రీవెన్స్ కమిటీకి పంపినట్లు ఏఎస్సై సురేందర్‌బాబు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున్న ప్రజలు డబ్బును తరలిస్తే వాటికి సంబంధించిన రసీదులను వెంట ఉంచుకోవాలన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), ఏప్రిల్ 11 : కౌకుంట్ల మండలం రేకులంపల్లి మాజీ సర్పంచ్ స్వామి తండ్రి కావలి వెంకటన్న గురువారం అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గ్రామానికి చేరుకొని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

మన్యంకొండలో సుందరకాండ పారాయణం

పాలమూరు, ఏప్రిల్ 11 : మన్యంకొండ శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలోని హనుమద్దాసుల మండపంలో సుందరకాండ పారాయణాన్ని గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం శనివారం వరకు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త మధుసుదన్‌కుమార్, ఈవో శ్రీనివాసరాజు తెలిపారు. కార్యక్రమంలో పర్యవేక్షకుడు నిత్యానందచారి, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

బీజేపీ కీలక నేతల రాజీనామా

నారాయణపేట, ఏప్రిల్ 11 : నారాయణపేట, మక్తల్ అసెంబ్లీ స్థానాలకు పోటీ చేసి ఓటమిపాలైన రతంగ్‌పాండు రెడ్డి, జలంధర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురామయ్యగౌడ్ గురువారం రాత్రి బీజేపీకి, తమ పదవులకు రాజీనామా చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి రాసిన రాజీనామా లేఖలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. కొన్ని చోట్ల రెడ్డి-బీసీల మధ్య వర్గపోరు ఉండగా.. నారాయణపేటలో మాత్రం రెడ్డి-రెడ్డి వర్గ పోరుగా నడుస్తున్నట్లు సమాచారం. దాదాపు 30 ఏండ్లపాటు పార్టీకి సేవలందిస్తూ వచ్చిన నేతలు రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. ఎన్నడూ లేని విధంగా ఒకే రోజు ముగ్గురు పెద్ద నాయకులు రాజీనామా చేయడం.. వీరి బాటలో మరికొందరు పార్టీని వీడేందుకు సిద్ధం కావడంతో ఏం జరుగుతుందనే చర్చ జోరుగా సాగుతున్నది.

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), ఏప్రిల్ 11 : చిన్నచింతకుంట మండలం ఉంద్యాలలోని సాదు మణెమ్మ ఇంట్లో ప్రమాదవశాత్తు వంటగ్యాస్ సిలిండర్ పేలింది. దీంతో ఇంట్లో ఉన్న ధాన్యంతోపాటు అన్ని వస్తువులు కాలి బూడిదయ్యాయి. విషయం తెలుసుకున్న ఎంపీపీ హర్షవర్ధన్‌రెడ్డి గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

FINANCIAL SERVICES
★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311979_All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

మహబూబ్‌నగర్‌లో ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

ఘనంగా రంజాన్

- కిక్కిరిసిన పట్టణాలు
- ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు
- ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, అధికారులు

మహబూబ్‌నగర్‌లో నమాజు చేస్తున్న చిన్నారులు

నమస్తే నెట్‌వర్క్, ఏప్రిల్ 11 : నెలరోజుల పాటు పవిత్రంగా ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు నెలవంక కనిపించడంతో గురువారం ప్రత్యేక ప్రార్థనలతో రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులతో కలిసి ఈద్గాల వద్దకు చేరుకొని ప్రార్థనలు చేశారు. మతపెద్దలు చెప్పిన బోధనలను విన్నారు. అనంతరం ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిదులు, అధికారులు ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని ఈద్గాల వద్ద ముస్లింలకు ఎంపీ మన్నె, ఎమ్మెల్యే యెన్నం, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ అభ్యర్థులు వంశీచంద్‌రెడ్డి, డీకే అరుణ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. జడ్చర్ల పాతబజార్‌లోని ఈద్గా, ఇండస్ట్రీయల్ ఏరియాలోని ఈద్గాల వద్ద ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, సీఐ ఆదిరెడ్డి ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మక్తల్ పట్టణంలోని ఈద్గా వద్దకు ఎమ్మెల్యే శ్రీహరి చేరుకొని ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. భూత్పూర్ పట్టణంలో మైనార్టీ నాయకులను మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మైనార్టీ నాయకుడు అహ్మద్ ఏర్పాటు చేసిన ప్రత్యేక విందుకు హాజరయ్యారు. నారాయణపేట పట్టణంలోని ఈద్గా వద్ద బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు నా మాజీ, అదనపు ఎస్పీ నాగేంద్రుడు, డీఎస్పీ లింగయ్య ముస్లింలను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

శుభాకాంక్షలు తెలుతపుతున్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

భూత్పూర్‌లో చిన్నారులతో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

నారాయణపేటలో ప్రార్థనల అనంతరం ఈద్గా నుంచి వెళ్తున్న ముస్లింలు

నారాయణపేటలో శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

మక్తల్‌లో శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

నారాయణపేటలో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

మక్తల్‌లో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే శ్రీహరి

మహబూబ్‌నగర్‌లో రంజాన్ వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఎత్తుకున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ

మహబూబ్‌నగర్‌లో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే యెన్నం, ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి

బడుగుల ఆశాజ్యోతి ఫూలే



మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో ఫూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ రవినాయక్

పాలమూరు, ఏప్రిల్ 11 : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం పూలే జయంతి సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డితో కలిసి జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు చదువుకుంటేనే సమాజం బాగుపడుతుందని గ్రహించిన వ్యక్తి అని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహనీయుడు జ్యోతిరావు పూలే

మహబూబ్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 11 : మహాత్మా జ్యోతిరావు పూలే మహనీయుడని, ఆయన సేవలు దేశానికే ఆదర్శమని కలెక్టర్ రవినాయక్ అన్నారు. గురువారం సమీకృత కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో మహిళల పాఠశాల విద్యను సులభతరం చేసి, కుల వ్యవస్థ నిర్మూలనకు కృషి చేసిన సంఘ సంస్కర్త అని కొనియాడారు.

జడ్చర్లలో..

జడ్చర్ల, ఏప్రిల్ 11 : మండలకేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పాల్గొని పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వివిధ కులసంఘాల నాయకులు పూలే విగ్రహాల వద్ద నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, కౌన్సిలర్లు ప్రశాంత్‌రెడ్డి, వెంకటేశ్, రమేశ్, ఉమాశంకర్‌గౌడ్ తదితరులున్నారు.

పూలే కృషి మరువలేనిది

ఊట్కూర్, ఏప్రిల్ 11 : కుల రహిత సమాజం కోసం పూలే చేసిన కృషి మరువలేనిదని తెలంగాణ విద్యావంతుల వేదిక ఉమ్మడి పాలమూరు జిల్లా సమన్వయకర్త మహేశ్‌గౌడ్, వీహెచ్‌పీ జిల్లా నాయకులు రాములు, భీమ్‌రాజ్, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు దశరథ్ అన్నారు. గురువారం ఊట్కూర్, బిజ్వార్ గ్రామాల్లో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ అరవింద్‌కుమార్, లక్ష్మీకాంత్‌రెడ్డి, లింగం, శ్రీనివాసులు, మోహన్‌రెడ్డి, శివకుమార్, శంకర్, వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో..

పాలమూరు, ఏప్రిల్ 11 : మమబూబ్‌నగర్‌లోని జ్యోతిరావు పూలే విగ్రహానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, బీసీ హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళ లకు అధిక ప్రాధాన్యం

మిడ్జిల్, ఏప్రిల్ 11 : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి తోడ్పడడంతోపాటు మహిళలకు అధిక ప్రాధాన్యం కల్పించిన వారిలో మొదటి వ్యక్తి జ్యోతిరావు పూలే అని అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బుచ్చయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనం వద్ద ఆయన చిత్రపటానికి ప్రజాప్రతినిధులు, దళిత బహుజన, రాజకీయ నాయకులు, అధికారులు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాగనూరులో..

మాగనూర్, ఏప్రిల్ 11 : మాగనూర్ జెడ్పీ హైస్కూల్ ఆవరణలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రమేశ్, మహేశ్, అంజి, మధు, కతలప్ప తదితరులు పాల్గొన్నారు.

సమసమాజ స్థాపనకు కృషి

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 11 : మహాత్మా జ్యోతిరావు పూలే సమసమాజ స్థాపనకు ఎంతగానో కృషి చేశారని బీసీ సంక్షేమశాఖ జిల్లా అధికారి కృష్ణమాచారి అన్నారు. గురువారం పట్టణంలోని తన కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమశాఖ జిల్లా అధికారి కన్యాకుమారి, హాస్టల్ వార్డెన్లు రేణుక, మంజుల, శివ, నరేశ్, రాము, అజయ్, సిబ్బంది పాల్గొన్నారు.

మహ్మదాబాద్‌లో..

మహ్మదాబాద్, ఏప్రిల్ 11 : మండల కేంద్రంలోని బస్టాండ్‌లో పూలే విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంటరానితనం, బాల్య వివాహాల నిర్మూళనకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి పూలే అని కొనియాడారు. మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన మానవతావాది, గొప్ప సంఘ సంస్కర్త అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శాంతిబాయి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో..

మక్తల్ టౌన్, ఏప్రిల్ 11 : మండలకేంద్రంలోని నారాయణపేట చౌరస్తాలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఎమ్మెల్యే శ్రీహరి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఆదర్శంగా తీసుకోవాలి..

భూత్పూర్, ఏప్రిల్ 11 : బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావుపూలే అని మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ అన్నారు. గురువారం పట్టణంలోని చౌరస్తా వద్ద పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

భూత్పూర్ : నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్

జడ్చర్లలో జ్యోతిరావుపూల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నారాయణపేట : పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు

ఫూలే జయంతిని విస్మరించిన అధికారులు

గ్రీన్‌బెల్ట్‌లో జ్యోతిరావు పూలే విగ్రహం

మహబూబ్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 11 : మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని అధికారులు విస్మరించారని బీసీ సమాజ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌సాగర్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని గ్రీన్‌బెల్ట్‌లో పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి అలంకరణలు చేయకపోవడం బాధాకరమన్నారు. ఈ విషయమై బీసీ సమాజ్ నాయకులు బీసీ కార్పొరేషన్ అధికారికి ఫోన్ చేసి వివరణ కోరగా ఎన్నికల కోడ్ నేపథ్యంలో తమకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందలేదని తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా వార్షికోత్సవం

సాంస్కృతిక ప్రదర్శనతో అలరిస్తున్న విద్యార్థులు

ఊట్కూర్, ఏప్రిల్ 11 : మండలంలోని మల్లేపల్లి యూపీఎస్ వార్షికోత్సవాన్ని బుధవారం రాత్రి హెచ్ఎం నర్సింగప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి నాగార్జున రెడ్డి , తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి వార్షికోత్సవం దోహదమవుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక నృత్య ప్రదర్శన చూపరులను ఆకట్టుకున్నది. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాణిక్యమ్మ, తపస్ జిల్లా కార్యదర్శి నరసింహ, పలు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.